

Dr. B. Naga Padmavathy
Dr. G. Amruthavalli Tayaru
Smt. K.V. Syamala Devi
P. Siva Prasad

# Nature and Environmental Conservation in Ancient and Modern Indian Literature

## (Part - 1)

Roshan Publications

## విషయ సూచిక


| Sl. No | | Pg. No |
|---|---|---|
| 1 | తెలుగు సాహిత్యంలో ప్రకృతి వర్ణన - సామాజిక చైతన్యం : డా॥ **నేలటూరి అనిత మార్గరెట్** | 1 |
| 2 | మనుచరిత్ర - ప్రకృతి వర్ణన: **షేక్ జరీనా బేగం** | 7 |
| 3 | ఆధునిక భావకవిత్వం - ప్రకృతి వర్ణన : **ఎం.మాధవి** | 9 |
| 4 | 'చెట్టు' శతకం - పర్యావరణ దృక్పథంయ:**కొలిపాక అరుణ** | 13 |
| 5 | పర్యావరణ పరిరక్షణ - సాహితీ కారుల బాధ్యత: **బలసాని నాగరాజు** | 17 |
| 6 | భాగవతం - ఋతు వర్ణనలు :డా॥ **పాలపర్తి శ్రీనివాసరావు** | 22 |
| 7 | విశ్వానాధవారి కిన్నెర వడకలలో ప్రకృతి వర్ణన: **నెమ్మలూరి భవాని** | 28 |
| 8 | రామాయణంలో ప్రకృతి పర్యావరణం : **పి. గంగా భవాని** | 32 |
| 9 | ఇతిహాసాలు - ప్రకృతివర్ణన : **డా.ఎన్. సుజాత** | 34 |
| 10 | డా.ఎమ్.హరికిషన్ కథలు-రాయలసీమ ప్రకృతిజన్యకష్టాలు:**కాటంరెడ్డి రామలింగారెడ్డి** | 37 |
| 11 | కవి చంద్రులు ఋతువర్ణన :**అన్నపరెడ్డి వీరకుమారి** | 41 |
| 12 | ప్రకృతి పర్యావరణ పరిరక్షణలో నాడు-నెడు : **కడిమం అజుబా మమతకుమారి** | 46 |
| 13 | దేవులపల్లి వారి సినిమాగీతాలలోని ప్రకృతి వర్ణన:**బలుపూరి మరియమ్మ** | 51 |
| 14 | ఆధునిక కవులు - ప్రకృతి వర్ణన: **రెడ్డి నీలిమ** | 56 |
| 15 | ప్రకృతి హితమ్ - వేదవాఙ్మయమ్:**పూషడపు సుబ్బారావు** | 60 |
| 16 | ఆధునిక తెలుగు సాహిత్యంలో జటగీతం కావ్యం - ప్రకృతి పరిశీతన:**డా.వి.ముకుందరావు** | 66 |
| 17 | పుట్టపర్తి నారాయణాచార్యుల వారి ప్రకృతివర్ణన: **ఎం.ఎన్.వి. సూర్య కుమారి** | 73 |
| 18 | ప్రకృతి - పర్యావరణ పరిరక్షణ - నాడు - నెడు : **డి. రామారావు** | 76 |
| 19 | రామాయణంలో ప్రకృతి వర్ణన : **దారపురెడ్డి కనక మహాలక్ష్మి** | 79 |
| 20 | వెద సాహిత్యం - ప్రకృతి పర్యావరణ పరిరక్షణ : **నెమ్మికంటి సంధ్యారాణి** | 81 |
| 21 | ఏకవీర - ప్రతీకాత్మక ప్రకృతి వర్ణనలు : డా॥ **వి.ఎన్. మంగాదేవి** | 84 |
| 22 | దీర్ఘకవితల్లో ప్రకృతి చిత్రణ : **సుంకర గోపాలయ్య** | 88 |
| 23 | ప్రకృతితో చెలిమి మానవాళికి కలిమి: డా॥. **రెంటపల్లి రవీంద్రభాన్** | 93 |
| 24 | ప్రకృతి పర్యావరణ పరిరక్షణ నాడు నేడు : **పెదప్రోలు శివ ప్రసాద్** | 99 |

# రామాయణంలో ప్రకృతి వర్ణన

దారపురెడ్డి కనక మహాలక్ష్మి
తెలుగు అధ్యాపకురాలు
శ్రీమతి వెలగపూడి దుర్గాంబ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల,
నిడదవోలు.

అనాది కాలం నుండి మానవుడికి ప్రకృతితో విడదీయరాని అనుబంధం ఉంది. మరో విధంగా చెప్పాలంటే సమస్త జీవరాశికి కూడా ఆధారభూతమయినది ప్రకృతి. ఏ కృతి అయినా ప్రకృతి నుండి ఆవిర్భవించినదే. మన భారతదేశానికి సంబంధించి, పూర్వ కవులు అందరూ కూడా ప్రకృతి వర్ణన లేకుండా ఏ రచనా చేయలేదంటే అతిశయోక్తి కాదు.

ప్రధానంగా మన పూర్వ ఇతిహాసాలైన "రామాయణ, మహాభారతాలలో" ఎక్కువ భాగం ప్రకృతి వర్ణనే కనిపిస్తుంది. రామాయణ కర్త అయిన వాల్మీకి ప్రకృతి పుత్రుడే. ఆయన జీవితమంతా కూడా అరణ్యాలలోనే గడిచింది. కాబట్టే అతని రామాయణంలో కూడా ప్రకృతి వర్ణన ప్రధానంగా గోచరిస్తుంది. ఆయన పక్షుల శోకాన్ని చూడగా కలిగిన మానసిక వేదన నుండి శ్లోక రూపంలో ఆవిర్భవించినదే రామాయణం. అటువంటి వాల్మీకి కృత రామాయణాన్ని అనుసరించి, తెలుగులో రాయబడినదే మల్లెమాల రామాయణం. వాల్మీకి రామాయణం ఏ విధంగా మొదటి నుండి చివరివరకు అత్యంత మనోహరంగా నడుస్తుందో, మల్లెమాల రామాయణం కూడా ప్రసాద గుణంతో సద్యోభావానుభూతిని కలిగించే ద్రాక్షాపాకంలో నడిచింది.

మల్లెమాల రచించిన రామాయణంలో అనేక వర్ణనలు పాఠకుల హృదయాలను ఆకట్టుకుంటాయి. వాటిలోనూ ప్రకృతి గురించిన వర్ణనలు మరింత హృద్యంగా ఉన్నాయి. వాటిలో కొన్నింటిని ఉదహరిస్తే,

రాముడు అరణ్యానికి వెళ్ళిన సమయంలో, భరతుడు రాముణ్ణి వెతుక్కుంటూ వచ్చిన సందర్భంలో భరద్వాజ ముని ఆశ్రమ ప్రదేశాన్ని సీస పద్యంలో వర్ణించారు.

"ఒక వంక బొడగన్న నకలంక జలముతో
నెగసి దూకెడు సెలయేళ్ల సొబగు
ఒక వంక బొడగన్న నుద్యానవనముల
జ్ఞప్తి చేసెడు నికుంజముల సొబగు
......................................................"

పై పద్యములో సెలయేళ్ల యొక్క అందాలను, పూదోటలను, కనువిందు చేస్తున్న శుక, పిక, కూజితాలను చూస్తూ, రకరకాల చెట్లను, ఆ ప్రదేశంలో ఆనందంగా తిరుగాడుతున్న జంతువులను చూసి, ఇటువంటి ప్రదేశంలో ఉండటానికి పూర్వ జన్మలో ఎంత పుణ్యం చేసి ఉండాలో కదా అని భరతుడు అనుకున్నాడంటే అదంతా ప్రకృతి గొప్పదనమే కదా!

అరణ్యకాండలో సీతారామ లక్ష్మణులు దండకారణ్యంలో ప్రవేశించగా అక్కడ కొండపై నుండి దూకుతున్న జలపాతాలతో, రకరకాల పుష్పాలతో, ఫలాలతో అలరారుతూ, వృక్షముల మీదవున్న అనేక రకాల పక్షుల కిలకిలా రావములను వింటూ, పురివిప్పి నాట్యం చేసే నెమళ్ళను చూస్తూ, చెవుల పిల్లులు అటూ ఇటూ తిరుగాడుతూ ఉండటం చూసి, వారి యొక్క అలసటనంతా మరిచి పోయారని వర్ణించడం చూస్తే ఆహ్లాదకరమైన ప్రకృతి మనిషికి ప్రశాంతతను కలిగిస్తుందని చెప్పకనే చెప్పటం జరిగింది. పంచవటి చేరిన రాముడు గోదావరీ తీరాన జల సమృద్ధి, పచ్చదనం కలిసిన ప్రదేశంలో తను నివాసాన్ని ఏర్పాటు చేసుకుంటాడు.

ప్రాతః కాలపు సూర్యరశ్మి యొక్క స్పర్శ, నది నుండి హంస, సారసాల కలకలారావాలు వినిపిస్తుండగా ప్రక్కన మయూరాల క్రేంకారాలు సమీప పర్వత గుహల నుండి ధ్వనించడం చాలా రమణీయంగా వర్ణించారు.

అలాగే హేమంత ఋతు వర్ణన ..........

సీ: "మధ్యాహ్న సూర్యుడు మబ్బుల వేసెన
దుప్పటి నొంటిపై గప్పు కొనియె!
అగ్నిదేవుడు తన్ను ఆవహించిన చలిన్
ముదమార గుండెల కదుముకొనియె!
చెంగు చెంగున గెంతు జింకలు పొదరిండ్ల
దూరి పూదుస్తులు దొడుగు కొనియె!
కొదమ సింగమ్ములు గుహల కౌగిళులందు
మదన తాపమ్ముతో ఒదిగిపోయె !

తే: పచ్చ పచ్చని పచ్చిక బయళులన్ని
మంచు మైదానముల రీతి మారిపోయి
పడుచు గాలులు పొరలాడు పొన్నులా యె!
అతులితమ్మౌర ? హేమంత ఋతువు మహిమ"

పై పద్యములో హేమంత ఋతువులో ప్రకృతి ఏవిధంగా ఉంటుందో అతి రమణీయంగా వర్ణించడం జరిగింది.

సీ: " వినువీథి మిము జూచి వేడుక పడుటీల
సాగిపోయెడు పక్షి జంటలార !
ప్రతిఫలమ్మడుగక ప్రాణుల నోదార్చి
యెపుడు పారెడు సెలయేరులార !
సకలకు శ్వాస నందించుచు
మేలొసంగెడు పిల్ల గాలులార !
........................................."

పై పద్యంలో రావణాసురుడు సీతను ఎత్తుకుపోయే సందర్భంలో సీతాదేవి రోదిస్తూ, నన్ను రాముడు ఎత్తుకుపోయాడన్న విషయాన్ని రామునికి ఎవరు చెబుతారు ? ఓ నీలి మేఘములారా మీరు ఈవిధంగా చూస్తే ఎలా? దీనురాలినైన నాకు మీరే దిక్కు! అని ప్రకృతితో చెప్పే రీతి ఎవరికైనా కంటతడి పెట్టిస్తుంది.

ఈ విధముగా మన పూర్వ ఇతిహాసాలలో ప్రకృతి యెడల చాలా గౌరవ భావంతోను, పూజనీయ భావంతోనూ మన పూర్వీకులు వ్యవహరించేవారని మనకు అవగతమవుతుంది. కానీ ప్రస్తుత మన సమాజంలో స్వార్థపరత్వం పెరిగి, ప్రకృతిని అన్ని విధాలుగా దోపిడీకి గురి చేస్తున్నారు. దీని వలన కాలుష్యం పెరిగి పోయి, ఆక్సిజన్ స్థాయిలు తగ్గిపోయి, మన భవిష్యత్ తరాల వారికి ఎనలేని నష్టాన్ని కలుగజేస్తుంది. ఈ సత్యాన్ని మానవుడు గ్రహించి ప్రకృతి విరాజిల్లేలా సహకరిస్తే ప్రకృతి కూడా మానవునికి అన్ని విధాల సుఖప్రదమైన జీవితాన్ని అందిస్తుందనడంలో సందేహం లేదు.

......................................o......................................

ఆధార గ్రంథములు :- 1. వాల్మీకి రామాయణం
2. మల్లెమాల రామాయణం